క్లుప్తంగా

ఖోఖోలో రాణిస్తున్న శ్రీవర్ష



మాక్లూర్: మండలంలోని బొంకన్‌పల్లికి చెందిన కాసుల శ్రీవర్ష ఖోఖోలో రాణిస్తూ జాతీయస్థాయికి చేరింది. ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటున్నది. బాల్కొండ మండల కేంద్రంలోని కేజీబీవీలో ఎనిమిదో తరగతి చదువుతున్న శ్రీవర్ష మొదటి నుంచి ఖోఖోలో రాణిస్తున్నది. గతంలో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో నిర్వహించిన సబ్ జూనియర్ ఖోఖో చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న శ్రీవర్ష.. గత సంవత్సరం తూప్రాన్‌లో నిర్వహించిన సబ్‌జూనియర్ చాంపియన్‌షిప్ పోటీల్లోనూ రాణించింది. ఇటీవల నందిపేట్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ ఖోఖో పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. తమ గ్రామానికి చెందిన బాలిక జాతీయస్థాయికి చేరడంపై గ్రామస్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో మహాచండీ యాగం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంతోపాటు కొల్‌పూర్ గ్రామంలోని భూమయోగేశ్వర ఆశ్రమంలో దత్తజయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహాచండీ యాగం నిర్వహించారు. కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్, భూమయోగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు చింత రమేశ్‌స్వామి ఆధ్వర్యంలో యాగం నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

29న అయోధ్య అక్షింతల కలశం ఊరేగింపు



రుద్రూర్: అయోధ్య శ్రీరామ మందిర తీర్థక్షేత్ర ట్రస్ట్ ద్వారా రుద్రూర్ మండల కేంద్రంలో ఈ నెల 29న ఆశీర్వాద అక్షింతలు, కలశం ఊరేగింపు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో గ్రామ ప్రముఖులతో సమావేశమై చర్చించారు. గ్రామ శివారులోని అయ్యప్ప సన్నిధానం నుంచి కలశం, అక్షింతలకు ఘనస్వాగతం పలకాలని నిర్ణయించారు. 29న ఉదయం 9గంటలకు శోభాయాత్ర ప్రారంభమవుతుందని, గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

ఏఐసీసీ ఇన్‌చార్జిని కలిసిన నాయకులు



నందిపేట్(ఆర్మూర్): మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ ఇన్‌చార్జి కృష్ణసాగర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సోమవారం కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీ అగ్రనాయకులను కలిసిన వారిలో జిల్లా నాయకులు పిప్రెర సాయారెడ్డి, దేగాం గంగారెడ్డి, పెంట ఇంద్రుడు, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



ఎడపల్లి(బోధన్): జానకంపేట ఆటో యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్, ఉపాధ్యక్షుడిగా షేక్ అల్తాఫ్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ జావిద్, కోశాధికారిగా షేక్ జహీర్, సలహాదారుగా షేక్ అహ్మద్, కమిటీ మెంబర్లుగా సయ్యద్ ఫహీం, ఎంఏ వహీద్, యూసుఫ్ బేక్, షేక్ గౌస్, షేక్ సాజిద్, సయ్యద్ అష్రు, మహమ్మద్ ఖాన్, షేక్ జమీల్, సులేమాన్, ఎం మల్లేశ్, కే సాయిలు, మహ మ్మద్ ఖాన్ ఎన్నికయ్యారు. నూతన కమిటీని జానకంపేట కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్ గౌడ్, జహీరుద్దీన్, తాహెర్, అశ్వక్ హుస్సేన్, లక్ష్మణ్ సన్మానించారు.


పిప్రిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


వేల్పూర్‌లోని జీసస్ గాస్పెల్ చర్చిలో..


బాల్కొండలోని చర్చిలో సందేశం ఇస్తున్న పాస్టర్


కమ్మర్‌పల్లి సియోను చర్చిలో..


వీరన్నగుట్ట చర్చిలో..

శాంతి స్థాపనకే క్రీస్తు జననం


వేల్పూర్ మండలం జాన్కంపేట్ ఐబీసీ చర్చిలో..


ఆర్మూర్‌లోని సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు


నందిపేట్‌లోని జూడా చర్చిలో ప్రార్థనలు

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- సందేశం ఇచ్చిన పాస్టర్లు
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, నాయకులు

సాక్షి నెట్‌వర్క్: లోకంలో శాంతి స్థాపనకోసమే క్రీస్తు జన్మించాడని పాస్టర్లు పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు తమ సందేశాన్నిచ్చారు. ఆర్మూర్, బోధన్, భీమ్‌గల్ పట్టణాలతోపాటు ఆయా మండలాలు, గ్రామాల్లోని చర్చిలు క్రిస్మస్ సంబురాలతో కళకళలాడాయి. చిన్నపిల్లలు, యువతీయువకులు జీసస్ జననంపై ప్రత్యేక గీతాలు ఆలపించారు. తనను తాను తగ్గించుకోవడానికి క్రీస్తు పశువుల పాకలో జన్మించాడని పాస్టర్లు పేర్కొన్నారు. పేదలకు సహాయం చేయడం, దీనులను ఆదరించడమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. క్రీస్తు ప్రేమను ప్రతి ఒక్కరూ రుచిచూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి మాక్లూర్ మండలంలోని చర్చిల్లో నిర్వహించిన సంబురాల్లో పాల్గొన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి వర్నిలోని సీఎస్ఐ చర్చిలో కేక్‌కట్ చేశారు.


వీరన్నగుట్టలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


ఎడపల్లిలో ప్రార్థనలు..


వర్నిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం


ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న క్రైస్తవులు


నవీపేట చర్చిలో..


బోధన్‌లోని సీఎస్ఐ చర్చిలో..


మాక్లూర్ మండలం మాదాపూర్‌లో..

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో అయ్యప్ప స్వామి సేవా సమితి, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, అఖండ దీప స్థానం, గోపూజ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, మండపారాధన, లక్ష్మీ గణపతి సహిత రుద్ర హోమం, దేవతామూర్తుకు జలాధివాసం తదితర కార్యక్రమాలను అవధూత దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు, చండీఉపాసకులు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామచరణ్‌శర్మ నేతృత్వంలో వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గురుస్వాములు నగేశ్‌శర్మ, వినోద్, భూమన్న, అయ్యప్ప మాలధారులు బద్దం తిరుపతిరెడ్డి, బోగ శ్యామ్, రాజ్‌వీర్ తదితరులు పాల్గొన్నారు.


గణపతి పూజ చేస్తున్న శ్రీరామచరణ్‌శర్మ

అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘన నివాళి


బోధన్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


వర్నిలో నివాళులర్పిస్తున్న నాయకులు

బోధన్‌టౌన్(బోధన్)/వర్ని/నందిపేట్: భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి, సుపరి పాలన దినోత్సవాన్ని బీజేపీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాజ్‌పేయి హయాంలో గ్రామీణ సడక్ యోజన పేరుతో గ్రామాల్లో రోడ్లు వేయించారని, కార్గిల్ యుద్ధంలో మన దేశం విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, నాయకులు దామోదర్, ధర్మపురి, సుధాకర్, గుంత గంగాధర్, వాసు, బొడ్డు రవి, మల్లెపూల గంగాధర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు. వర్ని మండల కేంద్రంలో బీజేపీ నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బీజేపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు గాండ్ల నర్సాగౌడ్, కొందపురం భోజన్న, కుమ్మరి చిన్నయ్య, నాగ సురేశ్, గంగాధర్, నాగతారక్, గద్దె రవి, పండ్ల కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నందిపేట మండల కేంద్రంలో..

వైభవంగా అయ్యప్ప ఆరట్టు


సాలూరలో పడిపూజలో పాల్గొన్న భక్తులు


వేల్పూర్‌లో ఆరట్టు ఉత్సవం..

వేల్పూర్: మండల కేంద్రంలో అయ్యప్పల మాలధారులు సోమవారం ఆరట్టు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రామాలయం నుంచి బీసీ కాలనీలోని అయ్యప్ప ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. పురోహితులు కరుణాకర్‌శర్మ, గురుస్వాములు వినోద్, దోర ప్రభాకర్, పోతాజి, చారి, మధుకర్, గణేశ్, మాలధారులు, మహిళలు పాల్గొన్నారు.

పడిపూజ..

బోధన్: సాలూర మండల కేంద్రంలో సొసైటీ మాజీ చైర్మన్ శివకాంత్ పటేల్ అయ్యప్ప పడిపూజను వైభవంగా నిర్వహించారు. దీక్షా స్వాములు, భక్తులకు భిక్షా(అన్నదానం) కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ప్రముఖ అర్చకులు ప్రవీణ్ మహరాజ్, గురుస్వాములు, దీక్షా స్వాములు కేతన్‌కుమార్, లక్ష్మణ్, మధు, సంజీవ్‌కుమార్, గంటే వీరేశం, వెంకటేశ్, బండే గంగాధర్, రాజు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

నేడు క్షత్రియుల గావ్‌ను ఝుమ్మన్

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని గోల్‌బంగ్లా వద్ద ఉన్న దత్తాత్రేయ సరస్వతీమందిరం(గుండం) వద్ద మంగళవారం క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో గావ్‌ను ఝుమ్మన్ (ఆత్మీయ సమావేశం) నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు మదన్‌మోహన్, బాడడ్ గంగామోహన్, గావ్‌ను ఝుమ్మన్ కన్వీనర్ షికారి శ్రీనివాస్ తెలిపారు. క్షత్రియుల పాల్గొని గావ్‌ను ఝుమ్మన్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు.

పోచమ్మ ఆలయ వార్షికోత్సవం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని పాతూర్‌లో పోచమ్మ ఆలయ రెండో వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. గ్రామపెద్దలు తమ సేవలను అందించారు.

శివాలయంలో ఎంపీ పూజలు



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వన్నెల్ కే గ్రామ శివారులోని గోదావరి నది ఒడ్డున ఉన్న శివాలయంలో పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు అబ్బి గంగారాం నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనవెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ఘనంగా దత్తజయంతి



ఎడపల్లి(బోధన్)/డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని ఠాణాకలాన్‌లో ఉన్న మాణిక్ ప్రభు మఠంలో సోమవారం దత్త జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. 200ఏళ్ల క్రితం మాణిక్‌నగర్ నుంచి స్వామివారి నిర్గుణ పాదుకలను తీసుకువచ్చి దత్తమందిరం నిర్మించారు. నాటి నుంచి ప్రతిఏడాది దత్త జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. సోమవారం స్వామివారి పల్లకీని ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సుమలత, అనిల్, సురేశ్, మురళీధర్, సంతోషం, గంగాధర్, కమలాకర్, గంగరాజు, ముఖేశ్, శ్రావణ్, పరశురాం పాల్గొన్నారు.

మారంపల్లిలో..

డొంకేశ్వర్ మండలం మారంపల్లిలోని దత్తాత్రేయ ఆలయాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అంతకు ముందు ఎంపీ ధర్మపురి అర్వింద్ సైతం దత్తాశ్రమాన్ని సందర్శించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్: పేదల సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. అంతకు ముందు కార్యాలయం ఆవరణలో మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం క్యాంప్ కార్యాలయంలో విన్నవించుకోవాలన్నారు. అధికారులు సైతం ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు వినయ్‌రెడ్డి అధికారలను బెదిరిస్తే ఊరుకోబోమన్నారు. నియోజకవర్గంలో గంజాయి, రౌడీయిజం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె గంగారెడ్డి, పెద్దోళ్ల గంగారెడ్డి, కంచెట్టి గంగాధర్, యమాద్రిభాస్కర్, జెస్సు అనిల్, ద్యాగ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.


క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వినతి..

ఇటీవలే పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు జీవో నెంబర్ 46ను రద్దు చేయొద్దని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

శివాలయంలో పూజలు..

నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు, కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సన్మానించారు. పెద్ద సంఖ్యలో భక్తులు గుట్టకు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి సుమన్, పీసీ గంగారెడ్డి, గంగాకిషన్, నక్కల లక్ష్మణ్, మల్లయ్య, చిన్నారెడ్డి, మీనాచందు, అయ్యప్ప శ్రీనివాస్, బొండ్ల ఆనంద్, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి పూజలు



బాల్కొండ: మండల కేంద్రంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాలు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కలశ స్థాపన, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందాంబ కల్యాణోత్సం, అన్నదానం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కోరారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – ఆక్వామెన్-2(ఇంగ్లీష్-2డీ)- 10.00, 7.15
హాయ్‌నాన్న(తెలుగు)- 12.45, 4.00
యానిమల్ (హిందీ)- 10.00

స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 08.30, 11.35, 3.10, 6.45, 10.20

స్క్రీన్-3 – సలార్ (తెలుగు) - 8.30, 12.05, 3.40, 7.15, 10.50

స్క్రీన్-4 – సలార్ (తెలుగు) - 8.45
డంకీ (హిందీ) - 12.20, 3.40, 7.00, 10.20

నిధులు మంజూరయ్యేనా?

- శిథిలావస్థలో కొత్తపల్లి శివారులోని వంతెన
- రూ.67 లక్షలతో ప్రతిపాదనలు
- మంజూరు కాని నిధులు



గుంతపై పోసిన మొరం



కొత్తపల్లి శివారులోని పెద్దవాగు రోడ్డుపై శిథిలావస్థలో ఉన్న వంతెన

బాల్కొండ: ముప్కాల్ మండలం నల్లూర్ జాతీయ రహదారి 44 నుంచి పెద్దవాగు వరకు ఉన్న పెద్దవాగు రోడ్డుపై కొత్తపల్లి శివారులో ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన మరమ్మతుల కోసం ఆర్‌అండ్‌బీ అధికారులు రెండు నెలల క్రితం రూ.67 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపించారు. కానీ ఇప్పటి వరకు నిధులు మంజూరుకాకపోవడంతో వంతెన మరమ్మతులకు నోచుకోవడం లేదు. కొత్తపల్లి పంట భూముల నుంచి ఎక్కువైన నీరు గుండెవాగులోకి వెళ్లేందుకు ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మాణ సమయంలో వంతెన నిర్మించారు. అప్పటి నుంచి నిర్వహణ లేక పోవడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది.

వంతెనపై గుంత..

రెండు నెలల క్రితం వంతెనపై పెద్ద గుంత ఏర్పడింది. నెలరోజులపాటు ప్రయాణికులు ఎప్పటిలాగే రాకపోకలు సాగించినా.. అధికారులు పట్టించుకోలేదు. చివరికి గుంతలో మొరం పోసి చేతులు దులుపుకున్నారు. మొరం కుప్ప రోడ్డుపై అడ్డంగా ఉంది. చీకట్లో ప్రయాణించే వారు మొరం కుప్పపైకి వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వంతెన పూర్తిగా కూలిపోక ముందే అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రద్దీ ఎక్కువ ఉండే రోడ్డు..

జాతీయ రహదారి 44 నుంచి రెంజర్ల మీదుగా జాతీయ రహదారి 63కు లింకు రోడ్డు ఉంది. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. పెద్దపెద్ద వాహనాలను ప్రతిరోజూ వెళ్తుంటాయి. సహకార సంఘాలకు ఎరువులను, రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా ఈ రోడ్డు మీదుగానే సాగుతుంది. వంతెన శిథిలావస్థలో ఉండటంతో అటు వైపు రావడానికి వాహనదారులు జంకుతున్నారు. నిధులు మంజూరు చేసి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

వంతెన మరమ్మతుల కోసం రూ.67 లక్షల అంచన విలువతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు ప్రారంభిస్తాం. రోడ్డు పక్క నుంచి ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేశాం.

– వినీత్, ఆర్‌అండ్‌బీ ఏఈఈ, బాల్కొండ

పెండింగ్ పనులు పూర్తి చేయండి

- అర్బన్‌పార్కును అందుబాటులోకి తేవాలి
- ఫారెస్ట్ అధికారులకు ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

మాక్లూర్: పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అర్బన్ పార్కును అందుబాటులోకి తీసుకురావాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. మండలంలోని అడవి మామిడిపల్లి శివారులో ఉన్న చిన్నాపూర్ అర్బన్‌పార్కును ఎమ్మెల్యే మంగళవారం సందర్శించారు. పార్కులో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద పార్కుగా చెప్పుకుంటున్న అర్బన్ పార్కులో ఏర్పాట్లు కూడా అందుకు తగ్గట్టుగానే ఉండాలన్నారు. చుట్టూ కంచె ఏర్పాటు చేసి అవసరమనుకున్న ప్రతి చోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారికి అతి సమీపంలో ఉన్నందున సందర్శకుల సంఖ్య ఎక్కువగానే ఉండే అవకాశం ఉన్నందున అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పార్కులో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. ఎంతో ఆర్భాటంగా నిర్మించిన పార్కును మరింత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్థానిక బీజేపీ నాయకులు గంగోనే సంతోష్, చిన్నాపూర్ వినోద్, ఫారెస్ట్ అధికారులు ఉన్నారు. అంతకు ముందుచిన్నాపూర్‌లో నిర్వహించిన దత్త జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడవి మామిడిపల్లి గ్రామానికి చెందిన ఆయా పార్టీల యువకులు రాకేశ్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.

అక్షింతల ఊరేగింపు



మాక్లూర్: మండలంలోని మాదాపూర్‌లో అయోధ్య శ్రీరాముని అక్షింతల ఊరేగింపు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్తులు ఊరేగింపుగా వచ్చి అక్షింతలను తీసుకెళ్లారు. మేదరి రాజు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిందితులకు ఉరిశిక్ష వేయాలి



మాక్లూర్: ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హతమార్చిన మండల కేంద్రానికి చెందిన గొల్ల ప్రశాంత్‌తోపాటు అతనికి సహకరించిన నిందితుల కు ఉరి శిక్ష వేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ అ న్నారు. మండలంలోని మానిక్‌బండార్ వద్ద మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్నేహితుడి ఆస్తిని కాజేసేందుకు అతడి కుటుంబ సభ్యులను హతమార్చిన ప్రశాంత్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులకు ఉరిశిక్ష వేయాలన్నారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి పోతన్న, నాయకులు లక్ష్మణ్, సుమన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

చెట్టుకొమ్మను తొలగించేదెన్నడు?



బోధన్: పట్టణంలోని గాంధీపార్కు రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్‌పై 20 రోజుల క్రితం చెట్టుకొమ్మ విరిడిపడింది. నాటి నుంచి ఆ కొమ్మ అలాగే ఉన్నా.. రైల్వేశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిరోజూ బోధన్ నుంచి నిజామాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు ప్ర యాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్లాట్‌ఫామ్‌పై చెట్టుకొమ్మ విరిగిపడి ఉండడంతో వారు ఇ బ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫామ్ పూర్తిగా చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉంది. ఇప్పటికైనా రైల్వే శాఖ అధికారులు స్పందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

జాతీయ సదస్సుకు తరలిన టీఎన్‌జీవోలు

సుభాష్‌నగర్: అఖిల భారత ఉద్యోగ సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) ఆధ్వర్యంలో పశ్చిమ్‌బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జాతీయ ఉద్యోగ సదస్సు ఏర్పాటు చేశారు. ఈసదస్సులో పాల్గొనడానికి టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన సంఘ ప్రతినిధులు మంగళవారం నిజామాబాద్ రైల్వేస్టేషన్ నుంచి తరలివెళ్లారు. టీఎన్‌జీవో జిల్లా సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, కేంద్ర సంఘం కార్యదర్శి పోల శ్రీనివాస్, సలహాదారులు ఆలకు ప్రసాద్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, అధ్యక్షుడు దినేష్ బాబు, అర్బన్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్, నాయకులు సంజీవయ్య, ఉమాకిరణ్, విశాల్, తదితరులు ఉన్నారు.

మంత్రి జూపల్లికి సన్మానం

సుభాష్‌నగర్: నగరానికి మంగళవారం విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) ప్రతినిధులు కలెక్టరేట్‌లో పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసి, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కుమార్, ప్రతినిధులు ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలి



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

పెర్కిట్(ఆర్మూర్): ప్రధాని నరేంద్రమోదీ ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసు, భూమన్న అన్నారు. మామిడిపల్లిలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అదాని, అంబానీలకు ధారదత్తం చేసి కార్మికుల ఉపాధి, భద్రతను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. నాయకులు బీ సూర్యశివాజీ, జెల్ల మురళి, ఎండీ ఖాజామొయినుద్దీన్, జేపీ గంగాధర్, శివకుమార్, రవి, పోశెట్టి, భారతి, మోహన్, రాజు, సుధాకర్, బాలయ్య పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని, ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ, మాజీ సర్పంచ్ ముస్కు భూమేశ్వర్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్, వీడీసీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పల్లపు వెంకటేశ్

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలలు పేదలకు అందేవిధంగా పక్కాగా సర్వే నిర్వహించాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్ అన్నారు. పట్టణంలోని యానంగుట్ట సుందరయ్య కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం అందించడంతోపాటు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల రుణం ఇవ్వాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాల్లో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అర్హులైన పేదలందరికీ పెన్షన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు కుతాడి ఎల్లయ్య, భూమన్న, వెంకట్ నారాయణ, కుల్దీప్ శర్మ, సాయిలు, నదీం, మస్రద్ బేగం, తిరుపతి, భగవాన్, కిషన్, కుంతబాయి, యమునా, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దత్తజయంతి



గైనిగుట్టలో దత్త జయంతిలో పాల్గొన్న భక్తులు



ఆర్మూర్‌లో అన్నదాన ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



నందిపేట మండలం కౌల్‌పూర్‌లో కలశ పూజ..



డొంకేశ్వర్ మండలం దత్తాపూర్‌లో..



రెంజల్ మండలం కళ్యాపూర్‌లో..

రెంజల్/ఆర్మూర్ టౌన్/బాల్కొండ/రుద్రూర్/నందిపేట్/డొంకేశ్వర్: దత్త జయంతి వేడుకలను భక్తులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. దత్తాత్రేయుని విగ్రహాలకు అభిషేకం, ప్రత్యేక పూజలు, డోలారోహణం, పల్లకీ ఊరేగింపు తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. రెంజల్ మండలం కళ్యాపూర్, బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో, పాతంగల్ మండల కేంద్రంతో పాటు రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గైనిగుట్ట స్వయంభు బసవేశ్వర ఆలయంలో దత్తజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నందిపేటలోని కేదారీశ్వర ఆశ్రమంలో ఐదురోజులపాటు కొనసాగిన దత్తజయంతి ఉత్సవాలు శనివారం ముగిశాయి. కౌల్‌పూర్‌లోని భూమయోగేశ్వర ఆశ్రమంలో, మల్లారంలో దత్తజయంతిని నిర్వహించారు. కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్‌తోపాటు మాతృశ్రీ వెంకుబాయికి భక్తులు పాదపూజ చేశారు. డొంకేశ్వర్ మండలం దత్తాపూర్‌లో 21 రోజుల పాటు భక్తులు హోమం నిర్వహించారు. మంగళవారం దత్త జయంతి, జాతరను నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయ ఆవరణలో ఉన్న సాయిబాబా ఆలయంతోపాటు చేపూర్ శివారులోని సాయిబాబా ఆలయంలో దత్తజయంతిని ఘనంగా నిర్వహించారు. క్షత్రీయ సమాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గోల్‌బంగ్లా గుండం వద్ద దత్తాత్రేయ జయంతిని నిర్వహించారు. అనంతరం గావ్ ఝుమ్మన్(అన్నదాన) కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఆర్మూర్‌లోని దత్తాత్రేయ ఆలయంలో..



ముప్కాల్‌లోని సాయిబాబా ఆలయంలో..

రుద్రూర్‌లో వీర్ బాల్‌దివస్



రుద్రూర్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి యెండల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మ పరి రక్షణకు చిరుప్రాయంలోనే ప్రాణ త్యాగం చేసిన ఫతేసింగ్, జోరావర్‌సింగ్‌ను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మతం మారాలని మొగల్ సైన్యం ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. ఫతేసింగ్, జోరావర్ సింగ్ నిరాకరించారన్నారు. నమ్ముకున్న ధర్మం కోసం సమాధి కావడానికి భయపడలేదని, అలాంటి అమరవీరులను స్మరించుకుంటూ వీర్ బాల్‌దివస్ జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శి సుధాకర్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు అలపాటి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు గణేశ్, నాయకులు బైండ్ల బాల్‌రాజ్, కృష్ణంరాజు, తోట శంకర్, వినోద్, గంగాధర్, శివకుమార్, సతీశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారిణికి సన్మానం



ఖలీల్‌వాడి: నగరంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన వైశాఖ అక్షర నిధి ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ చాటింది. ఈసందర్భంగా నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం అక్షరనిధిని మాజీ మంత్రి షబ్బీర్‌అలీ సన్మానించారు. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో క్రీడాకారిణి రాణించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్ తదితరులు ఉన్నారు.

ఆర్మూర్‌లో సినిమా సందడి



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంతోపాటు మండలంలోని మంథని, ఆలూర్ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా సినిమా షూటింగ్ కొనసాగుతున్నది. జిల్లా కేంద్రానికి చెందిన దర్శకుడు అభిలాష్ రెడ్డి స్వీయ దర్శకత్వంలో సప్తగిరి, ప్రియాంకశర్మ నటిస్తున్న సినిమాకు సంబంధించిన చిత్ర సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఓ పాటకు సంబంధించిన సన్నివేశాన్ని చిత్రీకరించారు. పట్టణ వాసులు హీరో సప్తగిరితో సెల్ఫీలు తీసుకోవడానికి ఎగబడ్డారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – ఆక్వామెన్-2(ఇంగ్లీష్-2డీ)- 10.00, 7.15
హాయ్‌నాన్న(తెలుగు)- 12.45, 4.00
యానిమల్ (హిందీ)- 10.00

స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 08.30, 11.35, 3.10, 6.45, 10.20

స్క్రీన్-3 – సలార్ (తెలుగు) – 8.30, 12.05, 3.40, 7.15, 10.50

స్క్రీన్-4 – సలార్ (తెలుగు) – 8.45
డంకీ (హిందీ) – 12.20, 3.40, 7.00, 10.20

ఆధ్యాత్మికం

■ వైభవంగా కల్యాణోత్సవం



బాల్కొండ: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ కల్యాణోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

■ వేంకటేశ్వర కల్యాణం



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్‌లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి కల్యాణోత్సవం ప్రారంభమవగా, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అలంకరణ, వసంతోత్సవం తదితర కార్యక్రమాలను పురోహితులు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. వీడీసీ అధ్యక్షుడు బద్దం గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు రూపాల ధర్మాజీ, కార్యదర్శి మేకల శేఖర్, బాలయ్య, శ్రీధర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

■ రాణాకలాన్‌లో పూర్ణాహుతి

ఎడపల్లి(బోధన్): మండలంలోని రాణాకలాన్‌లో మంగళవారం గీతా యజ్ఞం పూర్ణాహుతిని నిర్వహించారు. హనుమాన్, మాణిక్‌ప్రభు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

■ నేడు మండలపూజ



బోధన్: పట్టణంలోని రాకాసీపేట్ భీమునిగుట్టపై కొలువైన ఏకచక్రపుర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మండల పూజా మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో, గురుస్వాముల పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. మాలధారులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లెంపాటి శివన్నారాయణ, ఐఆర్ చక్రవర్తి కోరారు.

పడిపూజ..

సాలూర మండల కేంద్రంలో ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పనామస్మరణతో మండల కేంద్రం మారుమోగింది.

■ ఘనంగా భీమన్న ఉత్సవాలు

బాల్కొండ: ముప్కాల్ మండలం నల్లూర్, కొత్తపల్లి గ్రామాల్లో ఆదివాసి నాయక్‌పోడు సంఘం ఆధ్వర్యంలో భీమన్న ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గజాలు(ఉత్సవమూర్తులను) ఊరేగించారు. తప్పెట్లచప్పుడు, మంగళహారతులతో భీమన్నకు ఘనస్వాగతం పలికారు. అనంతరం కాలి నడకన పవిత్ర గోదావరికి ఉత్సవ మూర్తులను తీసుకెళ్లారు. కార్యక్రమంలో నాయక్‌పోడు సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



రుద్రూర్: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు సామాజిక సమానత్వం, భూ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. పోరాటాలు, ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించడంతోపాటు ప్రజాసమస్యలను పరిష్కరించిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎ.విఠల్‌గౌడ్, నాయకులు నల్ల గంగాధర్, రాజు, నగేశ్, శరత్, శివరాజు, రహీం, ఇమ్రాన్ పాల్గొన్నారు.